



అకాల వర్షం.. రైతుకు తీరని నష్టం!

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 27 మే 2026 పేజీలు : 14

## కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



**నూతనకల్ ..మే 26 (ప్రజా జ్యోతి):**

ధాన్యపు కొనుగోలును వేగవంతం చేసి ఐదు రోజులలో ధాన్యపు కొనుగోలును పూర్తి చేయాలని,రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలనకు పంపించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ హరి సింగ్, ఆర్డీవో వేణుమాధవరావు లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యపు గోదామును పరిశీలించడంతో పాటు మండలంలో జరుగుతున్న భూ సర్వే ప్రక్రియను వేర్వేరుగా తనిఖీ చేసి మాట్లాడారు.వర్షా బావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఐదు రోజులలో కొనుగోలును పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### బాల్య వివాహాల నిర్మూలనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**నల్గొండ మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

బాల్య వివాహాలను అరికట్టడంతోపాటు, బాలికల అభివృద్ధి కి సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల...మిగతా 2లో

### సమస్యల పరిష్కరించాలంటూ...

# మున్సిపాలిటీ ఎదుట బిఆర్ఎస్ నిరసన









## క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

భారతదేశాన్ని క్షయ రహిత దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చింతలపాలెం గ్రామ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నిక్షయ్ శిబిర్ కార్యక్రమం నిర్వహించారు.

## బొడ్రాయి పండుగలో ... గిరిజన నృత్యాలు చేస్తూ అలరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం నల్గొండ పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత తెలంగాణ లక్ష్యంతో "బాల్య వివాహ నిషేధ చట్టం--2006"పై విద్యార్థులకు ఉద్దేశించి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... బాలికల అభివృద్ధి కి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి, బాల్య వివాహాలను అరికట్టేందుకు విద్యార్థులు చైతన్యవంతంగా వ్యవహరించాలి, బాల్య వివాహాల వల్ల ఎంతోమంది బాలికల జీవితాలు దెబ్బతింటున్నాయి, కుటుంబాల్లో ఆవేదన మిగులుతున్నదని అన్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లో జరిగే బాల్య వివాహాలపై పోలీసులు లేదా అధికారులకు సమాచారం అందించాలని, బాలికలు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలను పంచుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ ద్వారా పిల్లలకు అనేక అవకాశాలు కల్పిస్తున్నదని, ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాను అతి మోతాదులో ఉపయోగించకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏఐ ఫోటో మార్ఫింగ్ వంటి సైబర్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఎంతో ముఖ్యమని, సమాజంలో తలెత్తుకుని జీవించేలా వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులకు సూచించారు. బాలికల సమస్యలపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రణామం వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు క్యారంస్ ఆడుతుండగా వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అనవసరంగా బయట తిరగవద్దని



సూచించారు. అవగాహన కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సి డి పిఓ లావణ్య, సి డబ్ల్యూ సి చైర్మన్ చింత కృష్ణయ్య, సి డబ్ల్యూ సి సభ్యులు భాస్కర్ వెంకన్న, డిసిపిఓ గణేష్, తదితరులు హాజరయ్యారు.



# అకాల వర్షం.. రైతుకు తీరని నష్టం!


**- చౌటుప్పల్ మండలంలో ఈదురుగాలులతో భారీ వర్షం**

**- కొనుగోలు కేంద్రాల్లో తడిసిముద్దైన ధాన్యం**

**- గాలికి ఎగిరిన తప్పరాలు.. ఆందోళనలో రైతాంగం**

**చౌటుప్పల్, మే 26 ( ప్రజా జ్యోతి )**





చౌటుప్పల్ మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. మండలంలోని పలు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడిసిముద్దయింది. బలమైన గాలుల ధాటికి టార్పాలిన్ కవర్లు, తప్పరాలు ఎగిరిపోవడంతో ధాన్యపు కుప్పలపై నేరుగా వర్షం కురిసింది.ఇప్పటికే కొనుగోళ్లు, ధాన్యం తరలింపులు నత్తనడకన సాగుతుండగా అకాల వర్షం రైతులను మరింత కుంగదీసింది. కొన్ని కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని కూడా లారీల కొరతతో రోజుల తరబడి అలాగే ఉంచారని రైతులు ఆరోపిస్తున్నారు. వర్ష సూచనలు ఉన్నప్పటికీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. అవసరమైనన్ని టార్పాలిన్ కవర్లు, రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో చిన్న వర్షానికే భారీ నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. ధాన్యం తడవడంతో రంగు మారి, నాణ్యత తగ్గిపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.వర్షం ప్రారంభమైన వెంటనే రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. కొందరు బస్తాలను భుజాలపై మోసి షెడ్లలో పెట్టేందుకు ప్రయత్నించగా, మరికొందరు ప్లాస్టిక్ కవర్లు కప్పేందుకు పరుగులు తీశారు. అయినా ఈదురుగాలుల వేగానికి అవి నిలవకపోవడంతో కళ్లముందే పంట నీటిపాలవుతుండటాన్ని నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయారు. తడిసిన ధాన్యాన్ని తరుగు పేరుతో తిరస్కరించకుండా మద్దతు ధరకే కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కరించాలంటూ... మున్సిపాలిటీ ఎదుట బిఆర్ఎస్ నిరసన

**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారంబి ఆర్ ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులుమాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు 124 కోట్ల తో నేషనల్ హైవే రోడ్డు ను పట్టణం గుండా తీసుకెళ్ళడానికి ఆనాడు డిల్లి సైతం వెళ్లి అధికారులను ఒప్పించాడని, ఇందులో 54 కోట్ల రూపాయలు ఇల్లులు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం ఇప్పించి ఎక్కడ ఇబ్బంది లేకుండా నిర్మాణానికి చర్యలు చేపడితే, సక్రమంగా నిర్మించే దమ్ము ఈ ప్రజా ప్రతినిధులకు లేదన్నారు. 3 కోట్ల రూపాయలతో మున్సిపాలిటి ఆధ్వర్యములో నిర్మించే డివైడర్లను తమ ఇష్టానుసారంగా కట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్మిస్తున్న అనవసర అసౌకర్య డివైడర్ల నిర్మాణాన్ని వెంటనే పునఃపరిశీలించి తొలగించాలని నాయకులు ముక్తకంఠం తో డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన వారు 565 మందికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే డ్రా పద్దతిలో ఎంపిక చేసారు. కాని ప్రస్తుతం అందులో కేవలం 332 ఇళ్ళు మాత్రమే పంచుతామని చెప్పి ఒక అబద్దపు జాబితా విడుదల చేయటం జరిగిందన్నారు . మిగిలిన ఇళ్ళను అధికార పార్టీ వాళ్ళకు ఇవ్వాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు.కావున పంపిణి ప్రక్రియను వేగవంతం చేసి నిజమైన అర్హులైన పేద ప్రజల అందరికి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులు మరియు ఇతర అర్హులైన వారికి పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయములో మున్సిపల్ డి ఈ వెంకన్న కి వినతి పత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో రాంబాబు,తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

చింతలపాలెం, మే 26 (ప్రజా జ్యోతి) : భారతదేశాన్ని క్షయ రహిత దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చింతలపాలెం గ్రామ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నిక్షయ్ శిబిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని. స్ఫుటం పరీక్ష, ఎక్స్‌రే పరీక్షలు, సైట్ టిబి ఇంజెక్షన్ ద్వారా రోగులను త్వరగా గుర్తించి సకాలంలో డాక్టర్లు మందులు అందిస్తున్నారని చెప్పారు. క్షయ వ్యాధి వల్ల సంభవించే మరణాలను తగ్గించడం, చికిత్స కోసం అయ్యే ఖర్చును సున్నాకు చేర్చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు, ఎంఎల్ ఎచ్ పి డాక్టర్ వినయ్, ఎంఎల్ ఎచ్ పి డాక్టర్ టి. నిఖిల్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో ... గిరిజన నృత్యాలు చేస్తూ అలరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలం వాచ్యాతండాలో మంగళవారం జరిగిన బొడ్రాయి పండుగ మహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొని సందడి చేశారు. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక బొడ్రాయి పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సాంప్రదాయ రీతిలో భోగ్ బండారు నిర్వహించారు. అనంతరం గిరిజనులతో కలిసి గిరిజన సాంప్రదాయ నృత్యం చేసి అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పండుగలు ప్రజల్లో ఐక్యమత్యాన్ని



పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గ్రామ సర్పంచ్ లావురి సుజాత రవి నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోదాడ మహానాడుకు తెదేపా శ్రేణులు తరలిరావాలి

## వర్చువల్ మహానాడు కు కోదాడలో ఘనంగా ఏర్పాట్లు

## మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వర రావు ఒరుగంటి ప్రభాకర్



**కోదాడ టౌన్, మే 26 (ప్రజా జ్యోతి):**

నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా వర్చువల్‌గా నిర్వహించబోయే తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వరరావు, ఒరుగంటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలో పార్టీ ముఖ్య నాయకులతో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. నేడు, రేపు రెండు రోజులపాటు కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలను అనుసంధానం చేస్తూ ఈ వర్చువల్ మహానాడును కోదాడలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మరింత నూతన ఉత్తేజంతో ముందుకు సాగేందుకు, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించేందుకు ఈ మహానాడు వేదిక కానుందని, కావున నియోజకవర్గంలోని తెదేపా అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు, కోలా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి

- రైతుకు 50 వేల ఆస్తి నష్టం
- జీవనాధారం కోల్పోయి కన్నీరుమున్నీ రవుతున్న రైతు
- ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహా రం అందించాలి అని ఇంద్ల వెంకటయ్య ఆవేదన,



నాగార్జునసాగర్ మే 26 ప్రజా జ్యోతి

మండల పరిధిలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది,ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందింది,బాధితుడు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలానికి చెందిన ఇంద్ల వెంకటయ్య,అనే రైతు తన జీవనాధారమైన పాడి ఆవును మేత కోసం తోలుకెళ్లగా, అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో ఆవు అక్కడికక్కడే మరణించింది,పాడి ఆవు విలువ సుమారు 50,000 ఉంటుందని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు,ఆ పాడి ఆవు ద్వారా వచ్చే ఆదాయమే తన కుటుంబానికి ప్రధాన జీవనాధారమని,ఇప్పుడు అది చనిపోవడం తో చేతికొచ్చిన జీవనోపాధి దూరమైందని రైతు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశాడు, ఆవును నమ్ముకుని బతుకుతున్న మమ్మల్ని ఈ ప్రమాదం రోడ్డున పడేసింది.ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మాకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలి రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళా వారోత్సవాల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం), మే 26 (ప్రజా జ్యోతి)**

మహిళా వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు మండలం కాపురాయపల్లి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. బాల్య



వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, అంగన్‌వాడీ టీచర్ లలిత, వర్కర్, గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు గ్రామ మహిళలు, తల్లులు పాల్గొన్నారు.

# వివోఏ మాధవిని ఎవరికోసం తొలగించాలి?

## సీసీ కోసమా? లేక లోనుకట్టని ఒక్కరిద్దరి కోసమా?



చింతపల్లి మే 26(ప్రజాజ్యోతి)ప్రతి పంచాయతీలో అధికార దుర్వినియోగం చేసుకున్న వారిదే పైచెయ్యి ఉంటుంది.తమ స్వార్థం కోసం ఎంతవరకైనా ధోగనారొచ్చా? ప్రతి ఉద్యోగంలో కులం కుంపట్టి చిచ్చుపెట్టి కాల్చేస్తుంది స్వార్థం.ఇక్కడ అదే జరుగుతోంది ఎంత ఖర్చు అయినాసరే నిన్ను తొలగించడమే నా లక్ష్యం అంటూ ఒకరు చెప్పుకుంటుంటే,,నేను చేయని తప్పుకు భయపడాల్సిన అవసరం నాకు లేదంటూ ధీమాతో మరొక్కరు.ఇద్దరి మధ్యన ఉంటూ శునకాంధం పొందుతున్నది మరొక్కరు.ఇలా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ వెలుగు కార్యాలయం పరువు తీస్తున్నారు.ఇక వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలంలోని పి.కే మల్లేపల్లి మహిళ సంఘాల్లో పని చేసే సీసీ నాగమ్మ,, అదే గ్రామానికి చెందిన విఓఏ మాధవి మధ్య కొన్ని రోజులుగా రోల్ వార్ నడుస్తుంది.ఇదిలా ఉంటె గ్రామంలోని మహిళ సంఘాల్లో లోన్ డబ్బులు ఎత్తుకున్న వారిలో కొంతమంది డబ్బులు చెల్లించలేక విఓఏ మాధవిపై విషం చిమ్ముతూ షోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు చేస్తూ శునకాంధం పొందుతున్నారని బాధితురాలు చెప్పుకొచ్చింది.సంగబంధం నుండి డబ్బులు ఇవ్వనందుకే నామీద కక్షసాధింపుతో గ్రామంలో నామీద లేనిపోని అవినీతి ఆరోపణలు చేస్తున్న సీసీ నాగమ్మను వదిలేసి నామీద ఎందుకు అవినీతి ఆరోపణలు చేస్తున్నారంటూ మాధవి కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది.నా మీద వచ్చిన అవినీతి ఆరోపణలు దృష్టిలో పెట్టుకొని నా మీదనే విచారణ చేపట్టాలని డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి కి పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.అయితే కొందరు సంఘాల అప్పు డబ్బులు పలుమార్లు అడిగినందికే తనమీద కక్షసాధింపుకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ అనంతరం ఎవరు తప్పు చేశారో తెలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది.ఇప్పటికే తనమీద షోషల్ మీడియాలో చేసిన పోస్టులు పెట్టిన ప్రతి ఒక్కటీ జిరాక్సులు తీసుకున్నట్లు గుర్తుచేసింది.సీసీ నాగమ్మ నాంపల్లి మండలంలోని సీసీగా పని సమయంలో కొన్ని గ్రామాల్లో ఆమెకు సహకరించని విఓఏలను ఇలానే గొడవలు పెట్టి తొలగించినట్లు మాధవి అన్నారు.విఓఏ యూనియన్ సైతం చింతపల్లి మండలంలో సీసీ నాగమ్మపై ఎస్పి కమిషనర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ బోధన

**మోత్కూరు, మే 26 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన బోధన ఉంటుందని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. మంగళవారం మోత్కూరు ఉన్నత పాఠశాల లో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన అత్యుత్తమ విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, కౌన్సిలర్లు కుర్మిళ్ల ప్రమీల , పన్నాల శ్రీ విద్య శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక సహకారం అందించిన దాత అల్లాడి సోమేశ్వర్, ఉపాధ్యాయులు టి.అంజయ్య ,ఇ.రాంప్రసాద్, సుధీర్ కుమార్, డి.మంజుల, ఏ.వెంకటాచారి, జె.ప్రవీణ్ డి.స్వప్న, జె.రవికుమార్ , ఆర్.వెంకటాచారి , మర్రి జయశ్రీ , టి. ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి !

## బిరాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

**మోత్కూరు, మే 26 (ప్రజా జ్యోతి):**

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. మోతుకూరు లో బీసీ ఉద్యోగుల సదస్సు మంగళవారం మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవని తెలిపారు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పిందని తెలిపారు. అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయనీ, అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుందన్నారు. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులకు, ఎన్ సి సి మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలన్నారు. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలనీ, బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలని, హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, ప్రైవేటు రంగం లో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలనీ , కేంద్రంలో ఖాలిగా యున్న



16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, ముత్యం వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, యాదగిరి,కళాబృందం రామలింగం, డప్పు స్వామి కలిమల నరసింహ, ఎడ్ల మహాలింగం, నరేష్ ముదిరాజ్, అంజి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే వడ్లను కొనుగోలు చేయాలి

## జిట్టా యువసేన నాయకులు సేవర్తి మధు

**భువనగిరి,రూరల్ మే,26**

(ప్రజాజ్యోతి,)గత నెల,రోజులుగా యాదాద్రి భువనగిరి,,జిల్లా పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వడ్లు సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల వారు ఆర్థిక,మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ఎప్పుడైనా అకాల వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన లియాదాద్రి భువనగిరి జిట్టా యువ సేన నాయకులు సేవర్తి మధు,ఈ సందర్భంగా రైతుల సమస్యలను,అత్యవసరంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...



# మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యకు వినతి

**మోత్కూరు, మే 26 (ప్రజా జ్యోతి):**

మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు మోత్కూరు కు వచ్చిన రాజ్యసభ సభ్యులు (ఎంపీ), బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూరులో కేంద్రీయ విద్యాలయం లేక ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఈ విశ్వ విద్యాలయం ఏర్పాటు



చేసినట్లయితే మోత్కూరు తో పాటు గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, మోటకొండూరు, నార్కట్ పల్లి మండలాల విద్యార్థులకు మంచి సౌకర్యం ఉంటుందని తెలియ జేయగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బయ్యని రాజు, చౌగొని సత్యం గౌడ్, అవిశెట్టి అవిలిమల్లు, తండ సత్తయ్య పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**- ఎండల తీవ్రత నుంచి రక్షణకు గ్రామపంచాయతీ చర్యలు**

**నాగారం మే 26 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం నరసింహులగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ తరాల కవిత ఆంజనేయులు ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ



పనులకు హాజరయ్యే కార్మికులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామపంచాయతీ తరఫున ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దావుల సతీష్, ఆశ వర్కర్ శైలజ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమల్లో అర్హత గల గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన సేవాలాల్ సేన**

**మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):**

మండలంలోని స్థానిక పరిశ్రమలలో అర్హులైన గిరిజన యువత కు ఉపాధి అవకాశం కల్పించాలని సేవాలాల్ సేన నాయకులు మంగళవారం తహసిల్దార్ బి. జవహర్ లాల్ కు వినతి చేశారు. ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ మండలం లో ఉన్నటువంటి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్, సిమెంట్ కర్మగారాల్లో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అన్ని తండాలు,గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విదంగామండలంలో ఉన్నటువంటి గిరిజన సమస్యలు పరిష్కారానికి మండల అధికారిగా కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధీరవత్ మోహన్ నాయక్, జిల్లా నాయకులు సచిన్ నాయక్,రామ్ సింగ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

మునగాల, మే 26 (ప్రజా జ్యోతి):

మహిళా వారోత్సవాల సందర్భంగా మునగాల మండల కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ చైతన్య నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువతులు, మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధికారులు బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా చదువుకు అంతరాయం కలగడంతో పాటు బాలికల భవిష్యత్తు అవకాశాలు కూడా తగ్గిపోతాయని వివరించారు. అలాగే తక్కువ వయసులో గర్భధారణ జరగడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన చట్టప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు జరపాలని గ్రామ ప్రజలకు సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు



మరియు యువత కలిసి బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాజంలో బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ ఐ సి పి ఎస్ సాగర్ వినోద్ ఐసిపిఎస్ సూపర్వైజర్ శ్రీలత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కార్యదర్శి చంద్రశేఖర్ అంగన్వాడీలు ఏఎన్ఎంలు ఆశాలు గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసం యూటర్న్ లు ఏర్పాటు చేయాలంటూ బిజెపి నాయకుల వినతి



మిర్యాలగూడ, మే 26,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో ప్రజల సౌకర్యం కోసం మరిన్ని యూటర్న్ ఏర్పాటు చేయాలంటూ మంగళవారం బిజెపి నాయకులు మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు వినతి చేశారు. పట్టణం నడిబొడ్డున నేషనల్ హైవే ఏర్పాటు చేసినందున హైవే మధ్యలో పెద్ద ఎత్తున డివైడర్లు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఉన్న యూటర్న్ లన్నీ మూసివేయడంతో పట్టణ ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు అన్నారు. పాదచారులు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడకుండా సాగర్ రోడ్డులో మూడు, నాలుగు చోట్ల యూటర్న్లు ఏర్పాటు చేయాలని, పాదాచారుల కోసం మధ్యలో కొన్ని సందులు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన పేదలకు నూతన పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

హాలియా,మే26(ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వారోత్సవాలు పురస్కరించుకొని ఆరోగ్యకరమైన జీవనశైలి పోషణపై అవగాహన కార్యక్రమం సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి ఆహారంలో భాగంగా ఆకుకూరలు కూరగాయలు పప్పులు పండ్లు చిరుధాన్యాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండేందుకు చూసుకోవాలని ఉప్పు చక్కెర తక్కువగా తీసుకుని జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలని తెలిపారు.గర్భిణీలు ప్రతి నెల క్రమం తప్పకుండా హెల్త్ చెకప్



చేయించుకుని ఆనిమియా లేకుండా చూసుకోవాలని వేసవికాలంలో తగినంత నీరు మజ్జిగ కొబ్బరి నీళ్ళు నిమ్మరసం వంటి పానీయాలు తీసుకోవాలని డాక్టర్ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ బి. చందర్ రావు,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,సూపర్వైజర్ రమాదేవి,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను కట్టిపడేస్తున్న ఎత్తిపోతల అద్భుత దృశ్యం

## వర్షాలతో సంతరించుకున్న సరికొత్త శోభ

నాగార్జునసాగర్ మే 26 ప్రజా జ్యోతి

ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునే ప్రముఖ పర్యాటక క్షేత్రం ఎత్తిపోతల జలపాతం ప్రస్తుతం సరికొత్త పర్యాటక శోభను సంతరించుకుంది,సోమవారం కురిసిన అకాల వర్షాలు,అదే సమయంలో తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడికాలువకు నీటిని విడుదల చేయడంతో ఎత్తిపోతలలో జలకళ సంతరించుకుంది, ఎగువ నుండి భారీగా వస్తున్న వరద నీటితో జలపాతం పాల పొంగులను తలపిస్తోంది, ఎత్తైన కొండకోనల మధ్య నుండి జలధారలు ఉరకలేస్తూ కిందకు దూకుతుండటంతో,ఆ దృశ్యం పాలు పొంగిపొర్లుతున్నట్లుగా అద్భుతంగా కనిపిస్తోంది,గత కొన్ని రోజులుగా నీరు లేక వెలవెలబోయిన జలపాతం,ప్రస్తుత వరద నీటితో ఒక్కసారిగా జీవం పోసుకుంది. చుట్టుపక్కల వాతావరణం కూడా ఆహ్లాదకరంగా మారడంతో ఈ పాలకడలి లాంటి అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు,స్థానికులు తరలివస్తున్నారు. ఎండ తీవ్రతతో నగర జీవితాల్లో విసిగిపోయిన పర్యాటక ప్రేమికులకు ఈ



జలపాత దృశ్యాలు సరికొత్త ఉత్తేజాన్ని ఇస్తున్నాయి.జలపాతం నుండి వచ్చే చల్లటి తుంపరులు,చుట్టూ అల్లుకున్న పచ్చదనం పర్యాటకులను ఎంతగానో మైమరపిస్తున్నా యి,ఫోటోగ్రాఫర్లు ఈ అద్భుత క్షణాలను తమ కెమెరాల్లో బంధిస్తూ సందడి చేస్తున్నారు,ప్రకృతి ప్రేమికులు మరియు పర్యాటకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఈ అద్భుతమైన వీకెండ్ స్పాట్ను వీక్షించేందుకు పర్యాటకులకు మరింత సంతోషాన్ని కల్పిస్తోంది.

# బెల్లి లలిత 27వ వర్ధంతి

సంస్థాన్ నారాయణపురం, మే 26, (ప్రజాజ్యోతి) : తెలంగాణ ఉద్యమ నాయకురాలు బెల్లి లలిత 27వ వర్ధంతిని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బెల్లి లలిత తెలంగాణ ఉద్యమాన్ని తన పాటలు ఆటల రూపంలో ఆడుతూ పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు. తెలంగాణ కోసం ప్రజలను జాగృతం చేస్తున్న బెల్లి లలితను చూసి భయపడిన అప్పటి ప్రభుత్వం అతి దారుణంగా ఆమెను హత్య చేయించిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, నాయకులు బైకని నరేందర్ యాదవ్, అంది నరేష్ యాదవ్, అంతటి స్వామి, రేవనపల్లి గోపాల్, కదారి లచ్చయ్య, మల్లయ్య, బిరయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షలతో సుస్థిర సాగు

మఠంపల్లి మే 26 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక లో మంగళవారం సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు.ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అధిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు,సున్నం శాతాన్ని గుర్తించవచ్చని,రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కే.వి.కే-గడ్డిపల్లి కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భూఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు.మట్టి నమూనాలు సేకరించే విధానానికి 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యేసుమల్ల వీరాలక్ష్మి,కార్యదర్శి వెంకటేశ్వర్లు,మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్, మండల విస్తరణ అధికారి శ్రావ్యాంజలి, త్రివేణి,రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై బాలికలకు అవగాహన

**పెన్ పహాడ్ మే 26(ప్రజా జ్యోతి):**

బాల్యవివాహాలు అరికట్టి బాలికల భవిష్యత్తుకు బాటలు వేయాలని సిడిపిఓ సుబ్బలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగరెడ్డిపాలెం, మాచారం గ్రామాలలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 2026" మహిళ వారోత్సవాలు సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ "బాల్య వివాహరహిత తెలంగాణ" లక్ష్యంగా బాల్య వివాహాల నివారణపై గ్రామ ప్రజలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల గ్రామాల సర్పంచులు ఒగ్గు కిరణ్, ఇటికాల శ్రీను మాట్లాడుతూ "బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే నినాదంతో చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు. "బాల్య వివాహాన్ని అరికడదాం.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం" అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే 1098కు లేదా 100 కు సమాచారం తెలపాల్సిందిగా కోరారు. బాల్య వివాహాలు జరిపించినా,



వివాహాలకు హాజరైనా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏపీఎం దాసరి అంజయ్య. ఎల్సిపిఓ నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ హనీఫా, స్వప్న, సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి, జండర్ స్పెషలిస్ట్ రేవతి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న, చైల్డ్ లైన్ ప్రతినిధి కిరణ్, సీసీ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి అఖిల్ , వివోఏలు గీతా రాణి,జయమ్మ, ఏఎన్ఎం దుర్గాభవాని, అంగన్వాడి కార్యకర్తలు వజ్రమ్మ, బేగం,దుర్గ, దివ్య, , ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను తాడుతో లాగుతూ... పెంచిన పెట్రో ధరలకు సి పి ఏం నిరసన

**మిర్యాలగూడ,మే 26,( ప్రజాజ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు పెట్రోల్ డీజిల్ పై ధరల మీద ధరలు పెంచుతూ సామాన్యునికి అందుబాటులో లేకుండాచేస్తున్న విధానాన్ని నిరసిస్తూ స్థానిక సిపిఎం కార్యకర్తలు మంగళవారం సాగర్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిపిఎం కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు,జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్ లుమాట్లాడుతూ పెట్రోల్ పై లీటర్ కు రూ.2.61 డీజిల్ పై రూ.2.71 చొప్పున ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యులతో ఆడుకుంటుందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కాగానే ఇంధన ధరలను మోడీ ప్రభుత్వం పెంచుతుందని పెట్రోల్ ధరలు విడుతలవారీగా పెంచడం వల్ల ప్రజలను నిశ్శబ్దంగా దోచుకుంటుందని వారు ఆరోపించారు. ఈ ధరలు పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతుందని, రోజుకు సగటున 60 లక్షల లీటర్లు పెట్రోల్ 70 లక్షల లీటర్ల డీజిల్ విక్రయిస్తున్నారని ఈ రెండింటి పై ధరల



పెంపుతో రాష్ట్ర ప్రజలపై పెను భారం పడుతున్నది వారన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని లేనియెడల ప్రజా ఉద్యమాలకుసిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకన్న, మంగరాజు, ముజీర్, శ్రీను, వెంకటయ్య,ఇద్దయ్య,ఐద్వా నాయకురాలు అరుణ, కౌసల్య, కరీమున్నీసా తదితరు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో నాలుగు సార్లు పెట్రోల్ ధరల పెంపు

**పెన్ పహాడ్ మే 26 (ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విడతల వారీగా పెరుగుతాయన్న సిపిఐ ముందస్తు హెచ్చరికలు నిజమయ్యాయని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు.మంగళవారం ఆయన మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మెహంగాయి మానవ్(నిత్య కృషీవలుడు) మళ్లీ తన ప్రతాపం చూపించాడని, పెట్రోల్ ధరలు పెరగబోవని పెట్రోలు కొరతలు దేశంలో లేవని సరిపడా నిల్వలు ఉన్నాయని ఇదే పెద్ద మనిషి పలు బహిరంగ సభల్లో ప్రకటించిన విషయాన్ని బిజెపి కార్యకర్తలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని, ఎన్నికల సందర్భంలో పనికి మాలిన వాగ్దానాలు చేయడం,మిగతా సమయాల్లో ప్రజల జీవితాలని ఏ విధంగా నాశనం చేయాలో ఆలోచిస్తూ ఉంటాడని రైతులను వ్యవసాయ కార్మికులను పట్టణ కార్మికులను పారిశ్రామిక కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న ఎన్డీఏ పాలకుల పని విధానాన్ని వారు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలు గుర్తించాలని గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు కేవలం హిందుత్వం కోసమే ఆ పార్టీని బలపరుస్తూ వస్తే భవిష్యత్తులో భారతదేశం ప్రమాదం అంచున నిలబడక తప్పదని, పెట్రోల్ ధరలు లీటర్ ఒక్కింటికి ఇరవైఐదు రూపాయలు పెంచాలని చమురు కంపెనీల డిమాండ్ కు తలొగ్గి రోజు విడిచి రోజు ధరలు పెంచుతున్నారని పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు పెంచితే ఆ ప్రభావంతో మొత్తం మధ్యతరగతి మరియు కింది స్థాయి ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతాయని ఒకపక్క ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారని మరోపక్క లేబర్ కోడ్ తెచ్చి కార్మికుల హక్కులను హరించి వేశారని మరోపక్క రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని వరి ధాన్యానికి క్వింటాకు కేవలం 72 రూపాయలు మద్దతు పెంచడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు పాలకులు చేస్తున్న ఈ ప్రజా ద్రోహాన్ని గమనించి చైతన్యవంతులై తగు రీతిలో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తిచేశారు



# శాంతిభద్రతల కై పీస్ కమిటీలు ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర డి జి పి సీవీ ఆనంద్ ను అభినందించిన పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

## శాంతి కమిటీలు వేయాలని డిజిపి ని కోరిన డా.వర్రె వెంకటేశ్వర్లు

**మోత్కూర్, మే 26 (ప్రజా జ్యోతి):**




తెలంగాణ రాష్ట్ర డిజిపి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను మంగళవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు . తెలంగాణ రాష్ట్రం లో సిసి పుటేజ్ ల నిర్వహణ, ఫ్రెండ్లీ పోలీసింగ్ తో శాంతి భద్రతలు అదుపులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డా.వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో శాంతి భద్రతల పరి రక్షణలో దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ నెంబర్ వన్ గా నిలవడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో సంఘ విద్రోహ శక్తుల నివారణకు అన్ని గ్రామాలు, పట్టణాల్లో నేరాల నియంత్రణ కోసం అన్ని వర్గాల ప్రజలతో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల ద్వారా నేరాలపై ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించాలని, నేరాలను అరికట్టే విధంగా పోలీస్ వ్యవస్థను తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వర్రే వెంకటేశ్వర్లు డిజిపి ఆనంద్ ని కోరారు.

# అన్నదాతల జీవితాలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మోత్కూరు, మే 26 (ప్రజా జ్యోతి):**

అన్నదాతల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరు మండలంలోని పది గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనడం లేదని ఆరోపించారు. పొలాల్లో ధాన్యం కుప్పల తెప్పలుగా పోసి ఉండగా, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని వేచి చూస్తున్నారని తెలిపారు. కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రావడం లేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక బస్తాకు సగటున 3.2 కేజీల కటింగ్ పేరుతో రైతులను దోచుకుంటున్నారని, క్వింటాల్‌కు 7.5 కేజీల వరకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. ధాన్యం కల్లాల్లో పోసి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని మండిపడ్డారు.

# పండించిన ప్రతి వడ్లగింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**ఆలేరు మే 26 ప్రజా జ్యోతి**



రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల కోసం బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన "రైతు గోస బిజెపి భరోసా" బస్సు యాత్రలో భాగంగా మంగళవారం ఆలేరు మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్ గారు ఎమ్మెల్యే ధన్పాల్ సింగ్ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి గారు రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు ఎంపీ కోడం నగేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు అశోక్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవరాజు లక్ష్మయ్య జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ రెడ్డి దాసరి మల్లేశం వట్టిపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి కామిటి కృష్ణ తడిసిన మల్లారెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి ,మండలాల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ , నంద గంగేష్ , గుండ్లపల్లి మహేశ్వరి సత్యనారాయణ కర్రి ప్రవీణ్ శ్రీధర్ రెడ్డి కాశినాదం విజయ్ రెడ్డి మేకల శ్రీను వినోద్ నాయక్ రమేష్ కౌన్సిలర్లు బొట్ల సంపత్ పాశి కంటి సంపత్ జిల్లా కౌన్సిల్ నెంబర్లు వడ్డెమ్మ నరేందర్ భోగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు ఏలుగల వెంకటేష్ బైరి మహేందర్ గౌడ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు హనుమంతు తునికి దశరథ జంపాల శ్రీనివాస్,సముద్రాల కల్పన బీజేవైఎం నాయకులు కుమారస్వామి తెరల శంకర్ వడ్డేపల్లి కిషన్ సందీప్ గారు తేరాల మంజుల గారు ప్రధాన కార్యదర్శులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు అందరూ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బాల్య స్నేహితుడి కుటుంబానికి కచ్చీర్ బ్యాచ్ అండ

**రూ. 24 వేల ఆర్థిక సహాయం అందజేత**

చిన్ననాటి స్నేహితులు.. మానవత్వాన్ని చాటుకున్న వైనం.



**మర్రిగూడ, మే 26(ప్రజాజ్యోతి ):**

కష్టకాలంలో తోడుగా నిలబడటమే నిజమైన స్నేహానికి నిదర్శనమని కుదాబక్ష్ పల్లి గ్రామానికి చెందిన 'కచ్చీర్ బ్యాచ్' బాల్య స్నేహితులు నిరూపించారు. ఇటీవల అకాల మరణం చెందిన తమ ప్రియ మిత్రుడు నాంపల్లి రాజు కుటుంబానికి అండగా నిలవాలని ఈ బ్యాచ్ స్నేహితులంతా ఒకతాటిపైకి వచ్చారు.ఐక్యమత్యంతో కలిసికట్టుగా స్పందించిన మిత్రులంతా కలిసి ?24,000/-రూ ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని రాజు కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అందజేశారు.ఈ సందర్భంగా 'కచ్చీర్ బ్యాచ్' స్నేహితులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు గడిచినా తమ మధ్య ఉన్న బంధం, స్నేహం చెక్కుచెదరలేదని, తమ కళ్ల ముందే ఒక మిత్రుడు లేడనే వార్త తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదు, కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలబడటమేనని చాటిచెప్పారు. చిన్నదైనా, పెద్దదైనా ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా అందించిన ఈ సహాయం, విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థికంగా, మానసికంగా ఉపశమనాన్ని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా, భావోద్వేగపరంగా మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ, వారి దయ, మానవత్వానికి బ్యాచ్ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సబ్సిడీ జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**మఠంపల్లి మే 26 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై అందజేస్తున్న జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ అన్నారు.మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న జీలుగు విత్తనాలను చైర్మన్ జవాజి రామచంద్రయ్య ప్రారంభించినారు.జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని తమ యొక్క కస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు.జీలుగు బ్యాగు 30 కేజీలు పూర్తి ధర 4905 రూపాయలు ఉండగా 50% రాయితీ 2452.50 ఫోను 2452.50 రూపాయలు చెల్లించగలరు.ఈ యొక్క కార్యక్రమంలో మండల ఎమ్మార్వో ఎల్ మంగ, మండలం ఎంపీడీవో జగదీష్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతునాగేశ్వరావు, సంఘ కార్యదర్శి బత్తుల తిరుపతయ్య, మరియు ఏఈవోలు శ్రావ్యంజలి, త్రివేణి,సంఘ సిబ్బంది సామేలు, సతీష్ కుమార్ , నాగరాజు,నాగేశ్వరరావు, సుభాని, పున్నమ్మ, భరత్,మరియు రైతులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అంబులెన్స్ లో మహిళా సాధారణ ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

**నూతనకల్. మే 26 (ప్రజా జ్యోతి):**

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కె రాణి మంగళవారం ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో, మార్గమధ్యంలోనే మహిళకు సాధారణ ప్రసవం నిర్వహించి తల్లి, శిశువును సురక్షితంగా ఉన్నారని డాక్టర్ వినయ్ రాజ్యలక్ష్మి యాకయ్య తెలిపారు సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గర్భిణిని సమీప ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే ప్రయాణ మధ్యలోనే ప్రసవ వేదనలు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రసవ సేవలు అందించారు. సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి మహిళకు



సాధారణ ప్రసవం జరిపించారు. అనంతరం తల్లి మరియు శిశువును సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయాల్లో 108 సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని స్థానికులు కొనియాడారు.

# అక్రమంగా ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత... కేసు నమోదు

**నూతనకల్.. మే 26 (ప్రజా జ్యోతి):**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.మంగళవారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న కన్నెబోయిన నరేందర్,బడావత్ రమేష్ లను పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వీరిద్దరూ తిరుమలాయపాలెం మండలం ఖమ్మం




జిల్లాకు చెందిన వారిగా గుర్తించినట్లు వారు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

# బాల్యవివాహాలు బాలల హక్కులు, ప్రొటెక్షన్ పై అవగాహన..

**నూతనకల్ ..మే 26 (ప్రజా జ్యోతి):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కిషోర బాలికల స్నేహ గ్రూపులను ఎన్నుకోవడంతోపాటు బాల్యవివాహాలు,బాలల హక్కులు వారి ప్రొటెక్షన్ పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సూర్య కళ ఫోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం ఝాన్సీ,వి వి కే ,ఎన్జీవో,అంగన్వాడీ టీచర్లు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



# భావితరాల కోసం గణం వారి వంశ చరిత్ర పుస్తకావిష్కరణ

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ 50 వ పుట్టినరోజు వేడుకలు

## గీత కార్మిక సంఘం మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం,**

మే 26, (ప్రజాజ్యోతి): బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రచించిన ఘనం వారి వంశ చరిత్ర పుస్తకం భావితరాలకు



ఆదర్శమని గీతా కార్మిక సహకార సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనం నరసింహ కురుమ 50వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా తాను రచించిన ఘనం వారి వంశ చరిత్ర పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కురుమ గూడెం గ్రామంలో గణం వంశస్తుల నివాసం వంశ చరిత్ర ను పుస్తక రూపంలో రూపొందించడం భవిష్యత్తు తరాలకు అందించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా గణం నరసింహ కురుమను అభినందించారు. బీసీ సంక్షేమ సంఘం లో చేస్తున్న నరసింహ మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కడారి మల్లేష్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కడారి వెంకటేష్, కోశాధికారి రావుల ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి కోడూరు అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు పాలకూరి కిరణ్ గౌడ్, వస్తాను నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, వివిధ పార్టీలు, బీసీ సంఘం నాయకులు కోడూరి బీరయ్య, వీరమల్ల కార్తీక్ గౌడ్ బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, చరక సత్యమ్మ, డోనూరు బుచ్చిరెడ్డి, రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేష్, శ్రీరాముల నరసింహ, మందుగుల బాలకృష్ణ, నీళ్ల సత్తయ్య, గణం సత్తయ్య, చెరుకుపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు.

**నడిగూడెం, మే 26, ప్రజా జ్యోతి:**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల వ్యాప్తంగా గంజాయి నిర్మూలనక ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం



మండల కేంద్రంలో నార్కోటి డాగ్ రోలెక్స్ తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అజయ్ కుమార్ మాట్లాడుతూ. గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్,టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు,బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, నాయకులు గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న,పల్లపు శ్రీనివాస్, మహమూద్, నాగభూషణం,కాసాని శివ,బడేటి శ్రీనివాస్, కాసాని పుల్లయ్య ఇస్మాయిల్, సంజీవరెడ్డి,రామిరెడ్డి, పాల్గొన్నారు.

# బాల్యవివాహాలకు దూరంగా ఉండాలి

చింతలపాలెం, మే 26 (ప్రజా జ్యోతి): బాలికలు బాల్యవివాహాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు అభ్యసించాలని గుడిమల్కాపురం ఉపసర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన



బాల్యవివాహాల అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలను కిషోర బాలికలు అంటారని, ఈ దశలో శారీరక, మానసిక, సామాజిక మార్పులు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. బాలికలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, బాల్యవివాహాలు చేసుకోకూడదని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది, వీఓఏలు, బాలికలు, గ్రామ పెద్దలు గండరపు వెంకటరమణ, దాసు వెంకయ్య పాల్గొన్నారు.

### గుడి తండాలో విషాదం.. కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి,

**దేవరకొండ, మే 26, (ప్రజాజ్యోతి):**

గుడి తండా గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నేనావత్ చందు (52) కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేనావత్ చందు తండ్రి గాసిరామ్, ఎస్టీ లంబాడ కులానికి చెందినవాడు. చేపల వేట వృత్తిగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం సుమారు 7:15 గంటల సమయంలో చేపల వేటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. అనంతరం తడిసిన బట్టలను ఇంటి వరండాలో ఉన్న స్టే వైర్ దండెంకు ఆరవేస్తుండగా, గాలి దుమారంతో ఇంటికి వచ్చిన కరెంట్ వైరు స్టే వైర్‌కు తగిలింది. దీంతో ఒక్కసారిగా చందుకు విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయాడు.స్పృహ లేకుండా పడిఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చందు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

పాలక వీడు, మే 26(ప్రజా జ్యోతి ):
విద్యుత్ వైర్ల మరమ్మతుల చేస్తుండంగా విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభం పైకి ఎక్కిన కాంట్రాక్టర్ విద్యుత్ షాక్కు గురై కిందపడడంతో మృతి చెందిన ఘటన పాలకవీడు మండలంలోని జానపహాడ్ దర్గా సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో మరమ్మతుల పనులను విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ క్రమంలో దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ కొర్ర రవి(32) మరమ్మతుల కోసం విద్యుత్ స్తంభం పైకి ఎక్కాడు. అయితే అప్పటికే



సంబంధిత లైన్లకు విద్యుత్ సరఫరా కొనసాగుతుండడంతో రవి విద్యుత్ షాకు గురై స్తంభం పై నుంచి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన రవిని వెంటనే మిర్యాలగూడ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. మృతుడి కి భార్య ఒక కూతురు ఉంది.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై బీఎస్పీ, సీపీఎం ధర్నా

**భూదాన్ పోచంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బహుజన సమాజ్ పార్టీ, సీపీఎం ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు మీసాల సైదులు మాట్లాడుతూ మిల్లర్లు రైతుల నుంచి రెండు కిలోలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సుమన్, గూని శ్రీకాంత్, సిపిఎం నాయకులు మంచాల మధు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



